



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

పేజీలు : 10

## గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల శుక్రవారం రాత్రి సైదాపూర్ గ్రామ శివారులో నీటి ఉధృతి ఎక్కువై రోడ్డు కొట్టుకుపోయిన సంఘటన స్థలాన్ని పరిశీలించి భారీ వర్షాలు కురుస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల జగ్గారెడ్డి అన్నారు.మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామంలో శనివారం 36 లక్షల రూపాయలతో 12 హై మాస్ట్ లైట్లను టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు.

## వరదలో చిక్కి అరచేతిలో వున్నా 30 మందినీ ప్రాణాలు కాపాడిన అధికారుల బృందం

మండలంలోని మల్కాపూర్ పెద్ద చెరువు తొగర్ పల్లి అలుగు క్రింద పక్కభాగంలో ఎస్టీ కుటుంబాలు 13 కుటుంబాలు దాదాపు 3040 ఏళ్లుగా రేకుల ఇల్లు కట్టుకోనీ జీవనం సాగిస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు అలుగు ఉధృతంగా పారడంతో శుక్రవారం అర్ధరాత్రి వారి నివాస ప్రాంతం ముంపుకు గురైంది.కరెంటు లేక చీకటిలోనే బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గడపాల్సి వచ్చింది.





# మొదలైన స్థానిక సంబురం

స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు..
10 ఎంపిటిసిలు 21 సర్పంచులు జడ్పీటీసీ,
ఎంపీపీ జనరల్ ఖరారు బరిలో ఆశావాహుల జోరు




ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సంబరం మొదలయ్యింది. శనివారం అందోలు ఆర్డీవో కార్యాలయంలో చీటీలు వేసి లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లను ఆర్డీవో పాండు ప్రకటించారు. అందోల్ ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల నాయకుల సమక్షంలో లాటరీ విధానంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు.

# డీఎస్పీ పంచరు షాపు నడుపుకునే వ్యక్తి కూతురు?

**వరంగల్ :** ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి గ్రామానికి చెందిన మౌనిక జీవితం చిన్నప్పటి నుంచి కష్టాలతోనే సాగింది. కూలీ పనులు చేసే తల్లి సరోజ, చిన్న పంక్చర్ షాపుతో కుటుంబాన్ని నెట్టుకొచ్చిన తండ్రి సమ్మయ్య.. ఇద్దరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమించేవారు. ఆర్థిక పరిస్థితి ఎంత కఠినంగా ఉన్నా.. వారు కూతురు చదువును మాత్రం ఆపలేదు. వారి త్యాగాలు, కలలని చూసి మౌనిక ప్రభుత్వ కొలువు సంపాదించి.. తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని చిన్నప్పుడే నిర్ణయిం చుకుంది. 2020లో డిగ్రీ పూర్తి చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా ఉద్యోగ సాధనపై ఫోకస్ పెట్టింది. కోచింగ్ సెంటర్లకు భారీ ఫీజులు కట్టే పరిస్థితి లేకపోవడంతో.. ఇంట్లోనే తన ప్రిపరేషన్ కొనసాగించింది. గ్రూప్-1 పరీక్షల కోసం రోజుకు 12 గంటలకుపైగా క్రమశిక్షణతో చదివింది. క్రమం తప్పకుండా టెస్ట్ పేపర్లు రాసి.. తన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగింది. కష్టాలు ఎన్ని వచ్చినా, లక్ష్యాన్ని వదల్లేదు. ఆ పట్టుదల ఫలించింది. తాజాగా విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో మౌనిక 315వ ర్యాంక్ సాధించింది. ఈ ర్యాంక్ ద్వారా ఆమె డీఎస్పీగా ఎంపికైంది. తల్లిదం డ్రులు ఒకప్పుడు చెమటోడ్చి నడిపిన పంక్చర్ షాపు ముందు, ఈరోజు డీఎస్పీగా నిలబడ్డ కూతురి విజయాన్ని చూసి వారి కళ్లలో ఆనందభాష్పాలు మెరిశాయి. మౌనిక గెలుపు కేవలం వ్యక్తిగత విజయమే కాదు.. అనేక పేద, మధ్యతరగతి యువతకు స్ఫూర్తి. శ్రమను ఆయుధంగా మార్చుకుంటే విజయమే నీ సొంతం అవుతుంది అని తన జీవితం ద్వారా నిరూపించింది మౌనిక. గ్రామమంతా ఆమెను అభినందిస్తారు. అం దరూ గొప్ప కూతుర్ని కన్నారు అంటుంటే మౌనిక తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.

## కబ్జా నుండి ప్రభుత్వ భూమిని రక్షించండి.

తహసీల్దార్ కు వినతి



**అల్లాదుర్గం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి )** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామంలో 863 సర్వే నెంబర్లు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ వర్గనికి చెందిన కొంత మంది కంచె వేసి కబ్జా చేశారని. గ్రామస్తులు శనివారం తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు ఏకమై జెసిబి సహాయంతో కబ్జా చేసి కంచె వేసిన వాటిని తొలగించడం జరిగిందని..ప్రభుత్వ భూమికబ్జా అవుతుంది అన్న విషయాన్ని గతంలో అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడి పెద్దాపూర్ గ్రామం పూర్తిగా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని తెలిపారు. కబ్జా గురైన ఈ ప్రభుత్వ స్థలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని గ్రామస్థులు తెలిపారు. ఈ ప్రభుత్వ భూమిని అటు విద్యార్థులకు, క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వ స్థలంలో క్రీడాకారులు శిక్షణ పొంది పోలీస్ శాఖలు ఉద్యోగాలు కూడా సాధించారని తెలిపారు.కబ్జా గురైన 14 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా ఉన్నత అధికారులు పరిశీలించి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమినీ కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు...

# డ్రోన్ల ద్వారా ఆహార పంపిణీ



**హైదరాబాద్ :** భారీ వర్షాలతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుండి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాలను వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అధికా రులు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అంది స్తున్నారు. హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ ఎంసీ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

### మంజీరా నదికి పోటెత్తుతున్న వరద

సంగారెడ్డి, మెదక్ జిల్లాలను మంజీరా నది వరద వణికిస్తోంది. సింగూరు, మంజీరా బ్యారేజీల నుంచి మంజీరా నదికి భారీ వరద వస్తోంది. మంజీరా ఉగ్రరూపానికి ఏడుపాయల వనదుర్గా ఆలయం గత కొన్ని రోజులుగా వరద నీటిలోనే ఉంటోంది. వరద ధాటికి ఆలయం వద్ద ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. అమ్మవారి ఆలయానికి వచ్చే దారులన్నీ మూసివేశారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులు నది వైపు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.

### ముందే హెచ్చరించినా పట్టించుకోలేదు

భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం జల దిగ్బంధంలో చిక్కుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదని, నేరపూరిత నిర్లక్ష్యమని ఆయన ఘాటుగా విమర్శించారు. వాతావరణ శాఖ ముందుగానే తీవ్ర వర్షాలు కురుస్తాయని హెచ్చరించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం అప్రమత్తంగా వ్యవహరించ లేదని ఆయన మండిపడ్డారు. వరద తీవ్రతను అంచనా వేయడంలో, ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడంలో సర్కారు పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ ముందుచూపు లోపం వల్లే పండుగ వేళ ఊళ్లకు వెళ్లే ప్రయాణికులు ఎంజీబీఎస్ బస్టాండులో వరద నీటిలో చిక్కుకుని రాత్రంతా భయంతో గడపాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో పరీవాహక ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బురద రాజకీయాలను కాసేపు పక్కనపెట్టి, సహాయక చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న ప్రయాణికులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. మూసీ పరిసర ప్రాంతాల్లో ముంపునకు గురయ్యే ప్రజలను గుర్తించి, వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.



హైమాస్ట్ లైట్లు ప్రారంభం.
భారీ వర్షాల పట్ల అప్రమత్తత అవసరం.
టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల శుక్రవారం రాత్రి సైదాపూర్ గ్రామ శివారులో నీటి ఉధృతి ఎక్కువై రోడ్డు కొట్టుకుపోయిన సంఘటన స్థలాన్ని పరిశీలించి భారీ వర్షాలు కురుస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల జగ్గారెడ్డి అన్నారు.మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామంలో శనివారం 36 లక్షల రూపాయలతో 12 హై మాస్ట్ లైట్లను టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు.సీడీసీ చైర్మన్ రాంరెడ్డి.కొండాపూర్ తహసిల్దార్ అశోక్.సీఐ సుమన్ కుమార్.ఎస్సై సోమేశ్వర్.కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింలు.వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

పద్మశాలి సంఘం కొండ లక్ష్మణ్ బాపూజీ సబండ వర్గాలకు కొండంత అండ గడ్డం జనార్ధన్

**జహీరాబాద్, సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )**పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండా లక్ష్మణ్ బాపూజీ అదిలాబాద్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామమైన వాకండి గ్రామం లో జన్మించి చిన్నప్పటినుండే సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ స్వతంత్ర సంగ్రామంలో కూడా నిజాం ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నిజాం నిరంకుశ పాలను వ్యతిరేకించే వాళ్ళ కోసం న్యాయ వాదిగా పని చేస్తూ గొప్ప రాజకీయ నాయ కునిగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఉపసభాపతిగా కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా బురుగుల రామకృష్ణ రావు మంత్రివర్గంలో మంత్రిగా కూడా పని చేసినారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పదవులు చేపడతానని శపథం చేసి శపథం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమించిన ఘనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ కొండ లక్ష్మణ్ బాపూజీ ని ఆదర్శంగా తీసుకొని నేడు ఒక పద్మశాలి లే కాకుండా అనేక కులాల వాళ్ళు రాజకీయంగా సామా జికంగా ఎదుగుతూ తన ఆశయాల కోసం పనిచేస్తున్నారు. వాస్తవానికి కొండ లక్ష్మణ్ బాపూజీ హైదరాబాద్ నగరం నడి బొడ్డున పద్మశాలిల కోసం



వారి సంక్షేమం కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా ఎందరో కులాలకు ఒక దిక్సూచిగా నిలిచారు అని మాట్లాడినారు. కార్యక్రమంలో పి.రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కర్దాస్ మనోహర్, బండారి సుదర్శన్, ఉపాధ్యాయులు గుజ్జరి రాందాస్, గడ్డం నాందేవ్, న్యాయవాదులు కర్దాస్ పవన్ డాక్టర్ ఒగ్గు విట్టల్, జెట్ల శివకుమార్, గూడ జగన్, గుడ్ల మల్లన్న, అరిగేఅంజన్న, బండారి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు..

10 ఎంపిటిసిలు 21 సర్పంచులు జెడ్పిటిసి, ఎంపిపి జనరల్ ఖరారు బరిలో ఆశావాహుల జోరు

**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27:** స్థానిక ఎన్నికల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన తరుణంలో మండలంలోని జెడ్పిటిసి ఎంపీపీ స్థానాలు జనరల్ రిజర్వేషన్ రావడంతో ఆశావాహులలో ఆశలు చిగురించాయి. దింతో మండల లో పోటీ తీవ్రత నెలకొంది. కాగా మండలంలోని 10 ఎంపిటిసి స్థానాలకు గాను 1) అంసాని పల్లి ఎస్టీ జనరల్ 2) సంగాయపేట ఎస్సీ మహిళా, 3) వరిగుంతం ఎస్సీ జనరల్, 4) కొల్చారం బీసీ మహిళ, 5) పైతర బీసీ జనరల్,6) రాంపూర్ బీసీ జనరల్ 7)ఎనగండ్ల బీసీ మహిళ (8) చిన్నఘన్పూర్ జనరల్ 9)పోతంశెట్టిపల్లి జనరల్ మహిళ,10) రంగంపేట జనరల్ స్థానాలకు గాను 1)సీతారాం తండా ఎస్టీ జనరల్ 2) వసరం తండా (ఎస్టీ జనరల్ )3)నా యిని జలాల్పూర్ (ఎస్టి మహిళ) 4) కొంగో డ్ (ఎస్సీ మహిళ) 5) వరిగుంతం (ఎస్సీ జనరల్) 6)సంగాయపేట (ఎస్సీ జనరల్ ) 7) అంసానిపల్లి (బీసీ మహిళ ) 8) చిన్న ఘన్పూర్ (బీసీ జనరల్) 9) ఏటిగడ్డ మందాపూర్( బీసీ మహిళ )10) పైతర (బీసీ జనరల్) 11) పోతంశెట్టిపల్లి (బీసీ జనరల్ )12) రాంపూర్ (బీసీ మహిళ) 13) ఎనగండ్ల (బీసీ మహిళ) 14) కొల్చారం (బీసీ జనరల్) 15) అప్పాజీపల్లి (జనరల్ )16) కిష్టాపూర్ (జనరల్) 17) కోనాపూర్ (జనరల్ మహిళ) 18) పోతిరెడ్డిపల్లి (జనరల్) 19)రంగంపేట (జనరల్ మహిళ) 20) తుక్కాపూర్ (జనరల్) 21) వెంకటాపూర్ (జనరల్ మహిళ )గా రిజర్వేషన్ ఖరారు అయ్యాయి. దింతో మండల వ్యాప్తంగా ఆశ వాళ్ళ జోరు ఉపందు కోవడంతో కోవడంతోఎన్నికల సందడి మొదలైంది.

## స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ది ముఖ్య పాత్ర

ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు
కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఘన నివాళి కలెక్టర్




**మెదక్ (ప్రజాజ్యోతి )27 సెప్టెంబర్ :** తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి ని పురస్కరించు కుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రో ద్యమ సాధనలో,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ చేసిన కృషి, నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లోనే మహిళా ప్రసవం



**సిర్గాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సింగర్ బొగ్గ తండాకు చెందిన మహిళ 108 అంబులెన్స్లోనే ప్రసవం అయ్యింది. గర్భిణికి పురిటి నొప్పులతో ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్లోనే సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. ప్రయాణంలోనే నొప్పి ఎక్కువ కావడంతో అంబులెన్స్ ఆపి డెలివరీ చేశారు. ఈఎంటి సిబ్బంది అరుణ్, డాక్టర్ కాశి రెడ్డి. తల్లి మగ బిడ్డను సురక్షితంగా ఆసుపత్రి చేర్చారు. కుటుంబ సభ్యులు సిబ్బంది సేవలను అభినందించారు.

## సిర్గాపూర్ లో ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంట్





**సిర్గాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఇందులో ముఖ్య అతిధిగా ఎస్సై మహేష్ పాల్గొని టాస్ వేసి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఇందులో గ్రామపెద్ద కళ్యాణ్ రావు పాటిల్, మాజీ ఎంపీటీసీ రాజకుమార్ స్థానిక సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇందులో సర్పాగౌడ్, బాలరాజు, విట్టల్, సికిందర్ అలీ, సాయి, వినోద్, గిరి, అనిల్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా అట్ల బతుకమ్మ వేడుకలు

**ఘనంగా ఊరురా అట్ల బతుకమ్మ'**

**అంబరాన్ని అంటిన అట్ల బతుకమ్మ సంబరాలు**

**అల్లాదుర్గం సెప్టెంబర్ 27 ( ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలంలో ఆయా గ్రామలల్లో చిన్న ,పెద్ద తేడా లేకుండా ఆడపడుచులు కలిసి ఎంతో సంబ్బురంగా జరుపుకునే పండుగనే బతుకమ్మ.బతుకమ్మ పేరు చెప్పగానే తెలంగాణ సాంస్కృతిక వైభవం గుర్తొస్తుంది. మానవ జీవితానికి ప్రకృతితో పెనవేసుకున్న బంధం. సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్సవం బతుకమ్మ. ప్రతి సంవత్సరం తెలంగాణ సాంప్రదాయాలకు చిహ్నంగా బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకుంటున్నాం. ఈ సంవత్సరం కూడా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ గా ప్రారంభించిన బతుకమ్మ వేడుకలు రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నానే బియ్యం బతుకమ్మగా ఐదవ రోజు అట్ల బతుకమ్మగా మహిళలు ఘనంగా జరుపుకుంటారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ లో భాగంగా ఉప్పుడు బియ్యంతో చేసిన అట్లు, దోశలు అమ్మవారికి నైవేద్యంగా పెడతారు



. బియ్యాన్ని నానబెట్టి దంచి చేసిన అట్లను గౌరమ్మకు నైవేద్యంగా పెడతారు. బియ్యం పిండి అట్లను అమ్మవారికి నైవేద్యంగా పెట్టి,అట్లనే ఆడపడుచులకు వాయనంగా అందిస్తారు.ఐదవ రోజు అట్ల బతుకమ్మ నాడు తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, మందారం, గుమ్మడి పూలను అందంగా పేర్చి అందమైన బతుకమ్మలను తయారు చేస్తారు. మహిళలు అందరూ వేడుకగా అట్ల బతుకమ్మను జరుపుకుంటారు.ఈ బతుకమ్మ వేడుకల్లో యువతులు, ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరదలో చిక్కి అరచేతిలో వున్నా 30 మందినీ ప్రాణాలు కాపాడిన అధికారుల బృందం









**భారీ వర్షాలతో పెద్ద చెరువు అలుగు ఉధృతం**

**చీకటిలో బిక్కుబిక్కుమంటూ గడిపిన రేయి**

**పడవలతో రెస్క్యూ చేసి హాస్టల్‌లో వసతి కల్పించిన అధికారులు**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలోని మల్కాపూర్ పెద్ద చెరువు తొగర్ పల్లి అలుగు క్రింద పక్కభాగంలో ఎస్టీ కుటుంబాలు 13 కుటుంబాలు దాదాపు 3040 ఏళ్లుగా రేకుల ఇల్లు కట్టుకోనీ జీవనం సాగిస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు అలుగు ఉధృతంగా పారడంతో శుక్రవారం అర్ధరాత్రి వారి నివాస ప్రాంతం ముంపుకు గురైంది.కరెంటు లేక చీకటిలోనే బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గడపాల్సి వచ్చింది. చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు బయటకు రాలేక గుప్పుగుప్పుమని క్షణాలు గడిపారు. వైద్యం చేయించుకోవడానికీ అవకాశం లేక కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ఈ విషయాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసమ్మ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి వెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, శనివారం ఉదయం నుంచి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. పడవ సహాయంతో కుటుంబాలను ఒక్కొక్కరిని సురక్షిత ప్రదేశానికి తరలించారు. అనంతరం వారిని గ్రామంలోని హాస్టల్ భవనంలో తాత్కాలిక వసతి కల్పించారు.స్వయంగా టి జి ఐ ఐ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ రక్షణ చర్యల్లో తాసిల్దార్ అశోక్, ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, పంచాయతీ అధికారులు ముందుండి పర్యవేక్షించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు అధికార యంత్రాంగం కృషి చేయడం స్థానిక ప్రజలు ప్రశంసించారు.

## బటర్ ఫ్లయ్ లైట్లను ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామాయంపేట పట్టణ అభివృద్ధి వైపు మరో ముందడుగు పడింది.**

**ప్రజా జ్యోతి రామాయంపేట సెప్టెంబర్ 27** మున్సిపాలిటీ పరిధిలో ధర్మారం చౌరస్తా రోడ్డు నుండి సిద్దిపేట చౌరస్తా వరకు అక్కడ నుండి మెదక్ బ్రిడ్జి వరకు రూ.1.80 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 200 బటర్ ఫ్లయ్ లైట్లను శనివారం నాడు సిద్దిపేట చౌరస్తాలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ ప్రజల 30 ఏళ్ల కల ఇప్పుడు నెరవేరిందన్నారు.మున్సిపాలిటీ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



చేస్తు న్నామన్నారు .ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళు తున్నామన్నారు.గత పది సంవత్సరాలుగా ఈ పట్టణానికి పెద్దగా అభివృద్ధి ఎవరు చేయలేదని, భవిష్యత్తులో మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు పనులు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి.

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి తెగిపోయిన రహదారులకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని సైదాపూర్ లో భారీ వర్షానికి కొట్టుకుపోయిన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని తహసిల్దార్ అశోక్ కు సూచించారు. సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రమత్తంగా లేదని, ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలన్నారు. నిర్లక్ష్యం చేయకుండా, సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిన రోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకు పోవడంతో చుట్టుపక్కల ఉన్న 40 ఎకరాలు వరి ,పత్తి పంటలు నష్టపోయాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు. భారీ వర్షాలతో 40 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ప్రభుత్వానికి హితవు పలికారు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పంట నష్టపోయిన రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామా గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మల్ల గౌడ్ తో పాటు స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు:

**ఎస్సై దుర్గ రెడ్డి**

**అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి**





**కంగ్టి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కంగ్టి ఎస్సై దుర్గ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం మాట్లాడుతూ..ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరుతోందని. కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కంగ్టి ఎస్సై దుర్గ రెడ్డి సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదన్నారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలల్లో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించాలని సూచించారు. పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్సై దుర్గ రెడ్డి విజ్ఞప్తి

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం






ఆలయాల్లో ప్రత్యేక పూజలు
భగవత్ కార్యా లో భాగస్వాములు కావాలి
దేశాయిపేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ధమారంచ గ్రామానికి చెందిన గలి బోయిన చిన్న లింగం దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మొదలైన స్థానిక సంబురం





-అందోలులో ఖరారైన రిజర్వేషన్లు
-ఆర్డీవో కార్యాలయంలో లాటరీ పద్దతిలో రిజర్వేషన్ల కేటాయింపు



**అందోలు, సెప్టెంబర్27 (ప్రజా జ్యోతి):** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సంబరం మొదలయ్యింది. శనివారం అందోలు ఆర్డీవో కార్యాలయంలో చీటీలు వేసి లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లను ఆర్డీవో పాండు ప్రకటించారు. అందోల్ ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల నాయకుల సమక్షంలో లాటరీ విధానంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. అందోలు మండలానికి సంబంధించిన 11ఎంపిటీసీ స్థానాలకు, 25గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రకటించారు. సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు ఇలా.. బిసి జనరల్: మన్సాన్ పల్లి, చింతకుంట, కిచ్చన్నపల్లి బ్రాహ్మణపల్లి తాడ్మన్నూర్. బిసి మహిళ: కొడేకల్, అక్సాన్ పల్లి, చందంపేట్, అన్నాసాగర్, రోళ్లపాడ్. ఎస్సీ జనరల్: రాంసాన్ పల్లి, అల్మాయిపేట, పొసానిపేట. ఎస్సీ మహిళ: ఎర్రారం, నాదులాపూర్, కొండారెడ్డిపల్లి. ఎస్టీ జనరల్: కొండారెడ్డిపల్లి తాండ. అన్ రిజర్వుడ్ జనరల్: నేరడిగుంట, డాకూర్, మాసాన్ పల్లి, పోతిరెడ్డిపల్లి. అన్ రిజర్వుడ్ మహిళ: కన్సాన్ పల్లి, తాలెల్మ, సంగుపేట, సాయిబాన్ పేట. ఎంపిటీసీ రిజర్వేషన్లు ఇలా.. బిసి జనరల్: తాడ్మనూర్, అల్మాయిపేట, అక్సాన్ పల్లి. బిసి మహిళ: నేరడిగుంట, రాంసాన్ పల్లి ఎస్సీ జనరల్: మన్సాన్ పల్లి, పోసాని పేట. అన్ రిజర్వుడ్ జనరల్: తాలెల్మ అన్ రిజర్వుడ్ మహిళ: పోతిరెడ్డిపల్లి, మాసాన్ పల్లి. కాగా అందోలు మండల ఎంపిపీ, జెడ్పీటీసీ బిసీ మహిళ గా పుల్కల్ మండల ఎంపిపి, జెడ్పీటీసీ బిసి జనరల్ గా చౌటకూర్ మండల ఎంపిపి, జెడ్పీటీసీ ఎస్సీ మహిళ గా మునిపల్లి మండల ఎంపిపి, జెడ్పీటీసీ ఎస్సీ జనరల్ గా రాయి కోడ్ మండల ఎంపిపి: బిసి మహిళ, జెడ్పీటీసీ: అన్ రిజర్వుడ్ మహిళ గా వట్పల్లి మండల ఎంపిపి: బిసి మహిళ, జెడ్పీటీసీ: బిసి జనరల్ గా రిజర్వేషన్లు జిల్లా కేంద్రంలో నిర్ణయించారు. స్థానిక రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఇప్పటి నుంచే నేతలు తమ అనుచరులతో మంతనాలు మొదలుపెట్టారు. స్థానికంగా ఎక్కడ చూసినా అందరి నోటా రిజర్వేషన్ల మాటే వినబడుతోంది. యువకులు సీనియర్లు గ్రూపులుగా చర్చించుకుంటున్నారు. ఆశావాహులు తమ సన్నిహితుల ద్వారా లాబీయింగ్ మొదలుపెట్టారు. నామినేషన్లు ముగిసేనాటికి ఎవరెవరు పోటీలో ఉంటారో.. ఎవరెవరు ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో విడుదల చేయడంతో వెనకబడిన తరగతుల ప్రజలు, నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాటలు చెప్పడమే కాదు వాటి అమలు దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ సర్కారుపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఎన్నికలపై శిక్షణ



**సిర్గాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించిన విషయాలపై ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శనివారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో శారద, ఎంఈఓ నాగారం శ్రీనివాస్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ...రాబోయే పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రిసైడింగ్ ఆఫీసర్లు బాధ్యత వహించి నిర్వహించాలని సూచించారు. ఇందులో ఆర్పిలు తుకారం గణపతి ఉన్నారు.

## పర్యాటక అభివృద్ధి కోసం సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రాంచందర్ గౌడ్



**ప్రజా జ్యోతిసెప్టెంబర్ 27 రామయంపేట్ సెప్టెంబర్ 27** పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి సమస్యలు ఏమైనా ఉంటే తాను తీసుకెళ్తానని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రాంచందర్ గౌడ్ అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రోహిత్ రావు దృష్టికి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించే దిశగా ఆయన దృష్టికి తీసుకెళ్తానన్నారు.మెదక్ జిల్లాలో ఏడుపాయల దేవస్థానం,మెదక్ చర్చి,ఖిల్లా,చల్మెడ తిరుమల స్వామి దేవస్థానం,అక్కన్నపేట ఫకీర్ సాల గుట్ట,పోచారం అభయారణ్యంతో పాటు పలు పర్యాటక కేంద్రాల అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.ఈ విషయంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుతో పాటు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.తక్కువ సమయంలోనే పర్యటక కేంద్రాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకోవడంతో పాటు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.గతంలో పర్యటక కేంద్రాలను పట్టించుకోలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్యటక కేంద్రాలకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు.మెదక్ జిల్లాలో గల పర్యటక స్థలాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం,ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలిస్తే త్వరితగతిన వాటిని పరిష్కరించేందుకు ముందుకు రావడం జరుగుతుందన్నారు .స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని కొనియాడారు.మచ్చలేని వ్యక్తిగా ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేసిన మహానీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు.ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజలకు సేవ చేస్తూ నడుచుకోవాలన్నారు.